సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
శనివారం 01 మార్చి 2025 | పేజీలు : 4





# విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్

## కుక్కలు దాడి చేసిన వీడియోచూస్తే మనసు చలించి పోయింది

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

-వీధి కుక్కల దాడిలో గాయపడ్డ రెటికల్ నందీశ్వర్ కూతురు

3లో



## బడ్జెట్‌లో మత్స్యకారులను విస్మరించిన మోడి సర్కార్

- చెరువులు కుంటల్లో ప్రభుత్వం బోర్లు వేయించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాలి.
- మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మ డిమాండ్.
- మత్స్య కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ.






# గాంధీజీ లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు

- ఘనంగా గాంధీజీ లో జాతీయ సైన్స్ దినోత్సవం
- సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుంది
- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు
- విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేవే సైన్స్ ప్రయోగాలు

మిగతా 4లో

చండూరు ఫిబ్రవరి 28 (సూర్య టుడే): సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని, విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.

# దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం



హైదరాబాద్,ఫిబ్రవరి28(సూర్య టుడే):

దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు.

డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు.

# ఝరాసంగం సంగమేశ్వర్ స్వామి ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహొత్సవం

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ సీ డి సీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్**



జహీరాబాద్ సూర్య న్యూస్ ఫిబ్రవరి 28 ఝరాసంగంలి శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన శివపార్వతి కళ్యాణ మహొత్సవం భక్తుల సమ క్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మానికి ఉమాకాంత్ పాటిల్ మాజీ సీ డి సీ చైర్మన్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాశివరాత్రి భక్తి, విశ్వాసం, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తులందరికీ శివుని ఆశీర్వాదాలు కలగాలని కోరారు. అనంతరం ఆలయ ఈఓ ఉమాకాంత్ పాటిల్ ను ఘనంగా సన్మానించారు.

# పురుగుల మందు తాగి ఆర్టీసీ కండక్టర్ ఆత్మహత్య

**-గాండ్లగూడలో విషాదఛాయలు**

**-కండక్టర్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం.. ఆర్టీసీ యజమాన్యం**




యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 28):. మండల పరిధిలో యాచారం గ్రామపంచాయతీ సమీపంలో గాండ్లగూడకు చెందిన ఆర్టీసీ కండక్టర్ అంజయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం సాయంత్రం పురుగుల మందు తాగడంతో స్థానికులు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ఉదయం చికిత్స నిమిత్తం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యాచారంలో కండక్టర్ అంజయ్య చనిపోవడం కుటుంబ సభ్యులు రోధ్దున పడ్డారు. ఆయన మృతి పట్ల గ్రామములో విషాదఛాయాలు నెలకొన్నాయి. ఆయన అంతక్రియలకు ఆర్టీసీ యాజమాన్యం, కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు. కండక్టర్ ఉద్యోగం ఆయన భార్యకు ఇవ్వాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరినట్లు తెలిసింది.

# డిండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు




డిండి ఫిబ్రవరి 28 (సూర్య టుడే): డిండి మండల కేంద్రములో గల దొంతినేని నర్సింహారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ఆంజనే యులు, రెడ్యానాయక్, బాలరాజు, విజయ్, పుష్పగిరి, సురేష్, కోకిల, ప్రేమనందం, గిరి, జానయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# నిధుల దుర్వినియోగ అంశమై విచారణ వాయిదా దురదృష్టకరం : కాసాల



చండూర్ ఫిబ్రవరి 28 (సూర్య టుడే): చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామ పంచాయతీలో నిధుల దుర్విని యోగం జరిగిందని ఈ అంశమై విచారణ జరిపించాల్సిందిగా నల్గొండ జిల్లా పంచాయతీ అధికారి కి ఇటీవల ఫిర్యాదు చేసినట్లు ఆ గ్రామ మాజీ ఉపసర్పంచి ఉప సర్పంచ్ ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదులో భాగంగా శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు విచారణ జరిపేందుకు గ్రామ పంచాయతీకి రాగా గ్రామంలోని కొందరు వ్యక్తులు విచారణ జరగకుండా గందరగోళం చేశారని దీంతో సదరు అధికారి విచారణ చేయకుండా అర్ధంతరంగా వెళ్లిపోవడం జరిగిందని శు క్రవారం ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నిన పంచాయతీలో జరిగిన అవకతవకలపై చట్ట ప్రకారం ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చండూరు జాతర కరపత్రాలు విడుదల:



చండూర్ ఫిబ్రవరి 28 (సూర్య టుడే): మార్చి 4 నుండి 9వ తేదీ వరకు చండూరు జాతర ఉత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం రోజు శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో విడుదల చేశారు.మార్చి 4 మంగళవారం రోజున శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, 6న గాయత్రి యజ్ఞం, 7న విమాన రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ,నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవంతో ఉత్సవాలు ముగియనున్నాయి. దేవాలయ చైర్మన్ శ్రీ రావిరాల నగేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కోమటి వీరేశం, గుర్రం బిక్షమయ్య, పులిపాటి ప్రసన్న, గుంటి వెంకటేశం, గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, చెరుపల్లి వెంకటేశం, చెరుపల్లి అంజయ్య, రావిరాల నగేష్ (బోర్ వెల్స్), కోడి వెంకన్న, కోడి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం జూలూరు వెంకటేశం, తిరందాసు శ్రీనివాసులు, దుస్స గణేష్, సంగెపు మల్లేష్, రాపోలు ప్రభాకర్, గుంటి యాదగిరి, గంజి గంగాధర్, అశోక్, కలిమికొండ కిరణ్, చిలుకూరి మణికుమార్, బొల్ల శ్రీకాంత్, తిరందాసు భాస్కర్, గంజి భిక్షం, చెరుపల్లి సాయి, ఏలే శ్రీనివాసులు, ఆలయ పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో మత్స్యకారులను విస్మరించిన మోడి సర్కార్

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 28
తెలంగాణ మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం ఫిబ్రవరి 28న ఇబ్రహీంపట్నం సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన మత్స్య కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ మత్స్యకారులకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందని విమర్శించారు.ఒక విధంగా మత్స్యకారును పూర్తిగా విస్మరించిందన్నారు.మత్స్యకారులతో పాటు పేద ప్రజలకు కూడా ఉపయోగపడని బడ్జెట్ అన్నారు.

ఇది కేవలం కార్పోరేట్లను దృష్టిలో పెట్టుకుని కేటాయించిన బడ్జెట్ అనిఅన్నారు. మత్స్యకారుల జీవన స్థితిగతులు ఇప్పటికే చాలా దుర్భరంగా ఉన్నాయని, ఈ మోడి పాలనలో మరింత పేదరికంలో మత్స్యకారులు నెట్టేయిబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మత్స్య సంపదపై ఆదారపడి జీవిస్తున్న మత్స్యకారులకు జలవనరులల్లో ఉన్న మత్స్య సంపద ప్రకృతి వైపరీత్యాలు కాలుష్యం వల్ల చనిపోతే ఎలాంటి నష్టపరిహారం ఇవ్వడం లేదని దీంతో మత్స్యకారులు తీవ్రమైన నష్టాలు చవి చూస్తున్నరన్నారని దానికోసం ఇన్సూరెన్స్ చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న మత్స్యకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పించన్లు ఇవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి దేశ వ్యాప్తంగా డిల్లీ నుండి గల్లిలో ఉన్న మత్స్యకారుల బస్తాలలో చేపల మార్కెట్లలో సంతకాల సేకరణ చేయించి కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తామని చెప్పారు. అధే విదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో ప్రకటించే బడ్జెట్ లో మత్స్యకారుల అభివృద్ధి కోసం 5 వెల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని చెరువులు కుంటలు ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో ఎండుతున్నాయని లక్షల రూపాయలు వెచ్చించి మత్స్యకారులు చెరువులు కుంటలలో వేసినారని చేతికి వచ్చిన చేపలు మృతి చేందుతున్నాయన్నారు. చెరువులు కుంటల్లో ప్రభుత్వం బోర్లు వేయించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాలన్నారు. ఈ వేసవికాలంలో చెరువులు కుంటల్లో ఉన్న కంపచెట్లను కొట్టించాలని పూడికతీతలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మత్స్యకార సోసైటిలు చేయించిదని కానీ వాటి బాగోగులు చూడడములో అప్పటి ఇప్పటి రెండు ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు. కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడితేవడానికి గ్రామ స్థాయి నుండి పోరాటాలు ఉదృతం చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి బొద్రమోని నర్సింహ్మా, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రావణమోని రాజు, మంచాల మండల అధ్యక్షులు చింతకింది జంగయ్య, మత్స్య మహిళా జిల్లా కో కన్వీనర్ నీరటి అనురాధ,అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి కావాలి రాములు, జిల్లా నాయకులు జోర్క నగేష్, మెకల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు డ్రగ్స్, ఆన్లైన్ గేమ్స్ తదితర వ్యసనాలపై అవగాహన సదస్సు

### ఇబ్రహీంపట్నం ఏసిపి కేపీవీ రాజు .



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 28
ఇబ్రహీంపట్నం మండలం తూలేకలన్(పెత్తుల్ల) గ్రామంలో యువతకు మహిళలకు అన్ లైన్ గేమ్స్, డ్రగ్స్, గంజాయి మీద చైన్ స్నాచింగ్, అమ్మాయిలను మహిళలను పోకిరిలు ఏడపించినా అప్రమత్తంగా ఉండాలని అవగాహనా సదస్సు నిర్వహించిన ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు. ఈ సందర్బంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ అలవాటు పడకుండా ఉండాలని గంజాయి వల్ల అనేకమంది కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నాయని గంజాయికి దూరంగా ఉండాలని, ఆన్ లైన్ గేమ్స్ వల్ల డబ్బులు బాగా సంపాదించు కోవచ్చని యువత ఆన్ లైన్ గేమ్స్ వల్ల యువత లక్షల రూపాయలు పోగొట్టుకుంటున్నారని అన్నారు.ఆన్ లైన్ గేమ్స్ వల్ల అప్పుల బాధలతో యువత ఆత్మ అత్యాలు చేసుకుంటున్నారని యువత ఆన్ లైన్ గేమ్స్ బారిన పడకుండా తల్లీ తండ్రులు జాగ్రత్తలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంకా సైబర్ నేరాలు కూడా పెరిగాయాని బ్యాంకుల నుండి కానీ ఇంకా ఎక్కడి నుండైనా ఫోన్ చేసి ఓటీపీ లు చెప్పమని అదిగితే చెప్పొద్దని సైబర్ నేరగాళ్ళు బ్యాంకు అకౌంట్ నుండి డబ్బులు కాళీ చేస్తే వెంటనే 1930 వెంటనే ఫోన్ చేసి చెప్పాలన్నారు .మహిళలను కాలేజి అమ్మాయిలను వెదించినా చైన్ స్నాచింగ్ చేసినా 100 డయల్ కు, షీ టీం కు సమాచారం ఇవ్వాలని ఈ సందర్బంగా గ్రామ ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం సీఐ జగదీశ్వర్ రెడ్డి, ఎస్సై ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుక్కలు దాడి చేసిన వీడియో చూస్తే మనసు చలించి పోయింది

### మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్.



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి28) : రేటికల్ నందీశ్వర్ కూతురు పై కుక్కలు దాడి చేయడం వీడియో చూస్తే మనసు చలించి పోయింది, అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం సంఘటన తెలిసిన వెంబడి షాద్ నగర్ పట్టణంలోని నందీశ్వర్ ఇంటికి వచ్చి జరిగిన సంఘటన గురించి తెలుసుకొని వీధి కుక్కల దాడిలో గాయపడ్డ 24 'వ' వార్డు మాజీ కౌన్సిలర్ రెటికల్ నందీశ్వర్ కుమార్తె ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తన అనుచర గణంతో తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ పరామర్శించి ముఖన దాడిలో గాయపడ్డ కూతురిని ఎలా ఉంది అని తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ ప్రజలను రక్షించాల్సిన బాధ్యత మునిసిపాలిటీ అధికారుల దేనని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకొని కుక్కల బారినుండి చిన్నపిల్లలను వృద్ధులను ప్రజలను రక్షించాలని, లేనిపక్షంలో మున్సిపాలిటీ అధికారులను నిలదీయాల్సిన అవసరం వస్తుందని హెచ్చరించారు. పరామర్శించిన వారిలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, షాద్ నగర్ పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్కల వెంకటేష్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నడికూడా రఘునాథ్ యాదవ్, తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. కుక్కల దాడి ఎలా జరిగింది అని నందీశ్వర్ ను టుడే న్యూస్ అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయగా.. కుటుంబ సభ్యులు చాలా విచారణ వ్యక్తం చేస్తూ.. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురుపై కుక్కల దాడి సంఘటన కుటుంబ సభ్యులను చాలా "షాక్" గురి చేసిందని అర్థమైంది. ఇలాంటి సంఘటనలు ఏ తల్లిదండ్రులకు రాకూడదని వారు అధికారులను రాజకీయ నాయకులను కోరారు. కౌన్సిలర్ గా ఉండి ఐదు సంవత్సరాలు కాలనీ ప్రజలకు సేవలు అందించాను ఇలాంటి ఘటన మా కూతురుకు జరగడం ఎంతో బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనాప్పటికీ అధికారులు తక్షణమే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడవలసిన బాధ్యత మున్సిపల్ అధికారులు సంబంధిత అధికారులపై ఉన్నది.

# గట్టుప్పల్ మండలం లో మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం

చండూర్ ఫిబ్రవరి 28 (సూర్య టుడే): నల్గొండ జిల్లాలోని జర్నలిస్టు హక్కులు ప్రయోజనాలు కాపాడేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ పేర్కొన్నారు. జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల విషయంలో కుట్రలు, కుయుక్తులతో కోతలు విధించేందుకు కసరత్తు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని గుర్తు చేశారు. శుక్రవారం రోజు మునుగోడు నియోజకవర్గం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ విస్తృత స్థాయి సమావేశం గట్టుప్పల్ లోని రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ జేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవారి భాస్కర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ దూర దృష్టి, విశాల హృదయంతో జర్నలిస్టుల ప్రయోజనం దృష్టా పని విభజన ఆధారంగా ఆయన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు చెయండి జరిగిందని అన్నారు. జర్నలిస్టులకు ఎవరైనా ఆ న్యాయం తలపెట్టే ప్రయత్నాలు ప్రపంచ జరుగుతున్నందున జర్నలిస్టులు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టులకు అన్యాయం జరిగే ఎలాంటి ప్రయత్నాలనైన తిప్పికొట్టేందుకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల హక్కులకు భంగ కలగ కుండా ప్రత్యక్ష పోరాటాలకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 జిల్లా కమిటీ సన్నద్ధంగా ఉంటుందని, ప్రత్యక్ష పోరాటాలకు మండల, ఏ ప్రభుత్వం ఉన్న జర్నలిస్టుల హక్కులకు భంగం, కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పని చేస్తుందని ఆయన వెల్లడించారు. ఐ జే యు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవ్వారి భాస్కర్ తెలంగాణ లో గడిచిన పదేళ్ళ కాలంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం తో స్నేహపూర్వక వాతావరణం లో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కుల ను సాధించుకోవడం జరిగింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చికొని కరోనా సమయం లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతో పాటు వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల అందరికీ అండగా నిలిచిన ఘనత తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ - 143 అన్నారు. జర్నలిస్టుల యూనియన్



ను పటిష్ట వంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరి కి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం లోని చండూర్ , నాంపల్లి, మర్రిగూడెం, గట్టుప్పల్, మునుగోడు మండల నూతన కమిటీలను వెంటనే సమన్వయంతో చేయాలని కోరారు. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే తీసుకున్న ప్రతి ఒక్కరి కమిటీ లో చోటు కల్పించాలని సూచించారు. జర్నలిస్టుల విస్తృత సమావేశానికి కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్టు గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టులకు పైసా ఆదాయం ఐక్యతతో మెలగడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇటీవల

## గాంధీజీ లో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం వేడుకలు





ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడతుందని అన్నారు. ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా, ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సివి రామన్ అగ్రగణ్యుడని అన్నారు. రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశ మొత్తం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటుందని తెలిపారు. 1930వ సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని, ఆయన సైన్స్ కు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని 1954 సంవత్సరంలో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిందని తెలిపారు. తదనంతరం సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు, క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్








ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 28విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని ఇబ్రహీంపట్నం ఆంగ్లిస్ట్ స్కూల్ కరస్పాండెంట్ నీలం భాను అన్నారు. సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ బయట పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడం లక్ష్యమన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వాటిని జిల్లా స్థాయికి తీసుకు వెళ్తామన్నారు. విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్ వీక్షించి స్టూడెంట్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించారని, విద్యార్థులను చూస్తుంటే బాల శాస్త్రవేత్తలుగా కనిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నీళ్ల చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.